01ATP08F_01ATP08F.qxd 08-11-2024 PM 10:43 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 09 నవంబర్ 2024 పేజీలు : 04

గుంతలుపడ్డ రోడ్లకు త్వరలోనే మోక్షం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, నవంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో గత ఐదేళ్లలో డ్రైనేజీవ్యవస్థ, రోడ్లఅధ్వానంగా మారాయని అనంతపురం అర్బన్ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గుంతలు పడ్డ రోడ్లకు త్వరలోనే మోక్షం లభిస్తుందన్నారు. మీ ఇంటికి మీఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఓల్డ్‌టౌన్‌లోని 12వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, 12వ డివిజన్ కార్పోరేటర్ జనబలం బాబా, మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఉదయం ఏడు గంటల నుంచి ఇంటింటికీ వెళ్లి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. దుకా ణాలు ఎక్కువగా ఉండడంతో ఆప్రాంతాలంతా కలియతిరిగారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికులు ప్రధానంగా తిలక్‌రోడ్డుసమస్య గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు అధ్వానంగా మారాయని అన్నారు. ఇప్పటికే నగరంలోని రోడ్ల మరమ్మతు లకు 35 లక్షల రూపాయలతో ఎన్‌సిఏపి నిధులు కోసం ప్రతిపాదనలు పంపామని, ప్రస్తుతం కలెక్టర్ వద్ద ఈ ఫైల్ ఉందన్నారు. త్వరలోనే నిధులురాగానే గుంతలుపడ్డ రోడ్లన్నింటికి మరమ్మత్తులు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు, మాజీ కార్పోరేటర్ సరిపూటిరమణ, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, రాయలసీమ బలిజ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, మాజీ కోఆప్షన్ మెంబర్ మున్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు, సుంకన్న, ఈడిగ నాగభూషణం, సిరిపాల రాంబాబు, మురళీ, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అర్జన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే భూ సమస్యల పరిష్కారం - మంత్రి సవిత

రెవెన్యూ సదస్సులో ఆర్జీలు స్వీకరి స్తున్న మంత్రి ఆర్డీఓ ఆనంద్‌కుమార్, మంత్రికి స్వాగతం పలకుతున్న తహాసీల్దార్ శ్రీధర్

పెనుకొండ, నవంబర్ 08 ప్రభాతవార్త: రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాలలో భూ సమస్యలు తక్షణమే పరిష్కరించబడతాయని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ, చేనేతజౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. పెనుకొండ మండలంలో మునిమడుగు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంక్షేమంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు గ్రామపంచాయితీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూశాఖలో ఆన్లైన్ ట్యాంపరింగ్, రికార్డులు తారుమారుపై అధికారులు గ్రామ స్థాయిలో ఫిర్యాదుల స్వీకరించి పరిష్కస్తారని, గ్రామ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూసదస్సులు నిర్వహించడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వ పాలనలో రెవెన్యూపరంగా ప్రజలు అనేకఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గ్రామస్థా యిలో జరిగే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు పాల్గొని సమస్య లకు పరిష్కారం చూపుతా రన్నారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్‌లో జరిగిన మోసాలపై రైతులకు వివరిస్తూ ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరిచేసుకోవాలని తెలియజేశారు. గత ప్రభుత్వం పట్టా పట్టాదా రు పుస్తకాలపై ముద్రించిన జగన్ ఫోటోలను తొలగించి భూ సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తూ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తుం దని మంత్రి అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ ఆనందకుమార్, తహసీ ల్దార్ శ్రీధర్, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపన

శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సతీమణి సిద్ద గంగమ్మ తదితరులు

మడకశిర టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహ పున:ప్రతిష్ట శుక్రవారం వేడుకగా నిర్వహిస్తున్నారు. ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయాన్ని గ్రామస్తులు, దాతల సహకారంతో పునరుద్ధరించామని న్యాయవాది రాధాకృష్ణ తెలిపారు. జయవిజయులు,గరుత్మంతుని నూతన విగ్రహాలు, నూతనధ్వజస్తంభం ప్రతిష్ట వైభవంగా నిర్విహించారు. అనంతరం వేణుగోపాలస్వామి, రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సతీమణి సిద్ద గంగమ్మ, కాంగ్రెస్ పార్టీసిడబ్ల్యూసిమెంబర్ రఘువీరారెడ్డి, న్యాయవాది రాధాకృష్ణ తదితరులకు వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సతీమణి సిద్దగల మధ్య చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహమూర్తి, రాజేష్ అంజన్, నాగరాజు, కిష్టప్ప, సుబ్బన్న, గంప నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

తెదేపా ప్రభుత్వంలోనే చేనేత రంగానికి మంచి రోజులు

- గత వైసిపి పాలనలో నేతన్నల ఆత్మహత్యలు - రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

ఆప్కో షో రూం ప్రారంభిస్తున్న మంత్రి సవిత , చేనేత చీరలు కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలోనే చేనేత రంగానికి మంచి రోజులు ఉన్నాయని, 2014-19 చంద్రన్న పాలన చేనేతలకు ఒక స్వర్ణయుగమని, ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, చేనేత కార్మికులకు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పుట్టపర్తిలో ఆప్కో షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్...చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపేశారన్నారు. ప్రభుత్వం నుంచి చేయూత అందకపోవడంతో, గడిచిన అయిదేళ్లలో ఎందరో నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చేనేతరంగానికి మంచిరోజులు వచ్చాయని, నేతన్నలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, అదే సమయంలో కొత్త పథకాలను కూడా అమలు చేయడానికి ప్రణాళికలు సైతం సిద్ధం చేశారన్నారు. ఇందులో భాగంలో చేనేత వస్త్రాల తయారీకి సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ప్రస్తుత ఏడాదిలో కొత్తగా 10 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఇప్పటికే రెండు షోరూమ్ లు ప్రారంభించామని, ప్రస్తుతం పుట్టపర్తిలో మూడో షోరూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవే కాకుండా త్వరలో మరో 7 షో రూమ్ లను ప్రారంభించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నేతన్నలు తయారు చేసే వస్త్రాలను కేవలం ఆప్కోలోనే కాకుండా అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ లోనూ విక్రయిస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తూ, నేతన్నలకు ఆర్థిక వృద్ధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, గుంటూరులో చేనేత బజార్లు ఏర్పాటు చేశామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్ ను స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించి, చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ చెందిన చేనేత వస్త్రాలు ఆప్కోలో లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులకు అండగా ఉండాలని మంత్రి సవిత కోరారు. పథకాలపై అవగాహన కార్యక్రమాలు ఆప్కోలను ప్రైవేటు వ్యాపార సంస్థలకు ధీటుగా నెలకొల్పుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే సమయంలో ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్లు చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఇందుకోసం నేతన్నలకు నూతన డిజైన్లపై శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. మగ్గాలు వినియోగించే చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాలకు వినియోగించే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించామన్నారు. చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కార్యక్రమాలు త్వరలో చేపట్టనున్నామని మంత్రి వెల్లడించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత పరిశ్రమకు అండగా ఉంటూ, నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆప్కో ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి సవిత చేనేత చీరలు కొనుగోలు చేశారు. అంతకు ముందు పుట్టపర్తికి వచ్చిన మంత్రి సవితకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆప్కో ఎండీ పావనమూర్తి, ఆర్టీవో సువర్ణ, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకువరం అని ఎమ్మెల్యేబండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 6,34,089ల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ అనారోగ్య సమస్యలతో, ప్రమాదాలలో గాయపడి మెరుగైన వైద్యం పొందేందుకు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలను అన్ని రకాలుగా ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ దారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి, పంచాయితీలకు ఆదాయం పెంచడమే లక్ష్యం

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

గ్రామాలను ఓవైపు అభివృద్ధి బాటలో నడిపించడంతోపాటు మరోవైపుపంచాయితీల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఆమె ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎన్ఆర్ఈజిఎస్, పిఆర్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. నియోకవర్గంలో జరుగుతున్న పనులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు తక్షణ అవసరం ఏంటన్నది గుర్తించి ఆ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పంచాయితీలలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు నిర్వహణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి గుత్తలు చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కడా చిన్న లోపం కనిపించినా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఎమ్మెల్యే కాలవ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, నవంబర్ 08 ప్రభాతవార్త:

కణేకల్లు-ఉరవకొండకు పోయే రోడ్డు కలేకుర్తి క్రాస్ నుండి కలేకుర్తి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు రూ.1కోటి 8లక్షలు గ్రౌండ్‌తో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు రాయదుర్గం నియోజకవర్గం శానసభ్యులు కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా శుక్రవారం భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శానసభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటు చూసినా రహదారుల గుంతలమయంతో ప్రజలు నానా అవస్థలు పడుతుంటేవారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినాక ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు నిర్మాణం మరమ్మత్తుల కోసం వేల కోట్ల రూఆపాయలను పెట్టి రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కలేకుర్తి గ్రామానికి పోవాలంటే నేటి వరకు చాలా కష్టాలు ఉండేవని కణేకల్లు చెరువు కట్ట నుండి కలేకుర్తి క్రాస్ వరకు రూ.48కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి దసరా రోజే భూమిపూజ చేశామన్నారు. ఈ కోటి లక్షల ఖర్చుతో కలేకుర్తి గ్రామములోకి పూర్తిగా రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. దీనివలన ఈ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కలయికతో రాష్ట్రంలలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌జ ఆనందరాజులు, కన్వీనర్ లాలెప్ప, సుదర్శన్, శరబన్నగౌడ్, హనుమాపురం సర్పంచ్ జయరామచౌదరి, ఎంపిటిసి నరేంద్రబాబు, వన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

ప్రధాన వీధులను అధికారులతో కలిసి పర్యటన

డ్రైనేజీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలో పాత బస్టాండ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటిగా మారి 2దశాబ్దాలు గడిచిపోయినా పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లమీదనే మురికి నీరు కాలువల్ల ప్రవహించేటువంటి పరిస్థితులను గమనించి ఎమ్మెల్యే డ్రైనేజీ నిర్మాణాలను ప్రత్యేక చర్యలఉ తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రధాన మురికి కాలువతో పాటు వీధులను అధికారులతో కలిసి పర్యటించి డ్రైనేజీల నిర్మాణాలకు ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే చొరవ తీసుకుని పాత బస్టాండ్ ప్రాంతంలో మురికి నీటటి సంపును ఏర్పాటు చేసి అక్కడి నుండి ప్రధాన మురికి కాలువకు అనుసంధానం చేసి పనులను ప్రారంభించారు. ఈ పనులను శుక్రవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నేత మేనల్లుడు అవినాష్ డ్రైనేజీ నిర్మాణ పనులు సాగుతున్న తీరును అధికారులతో కలిసి ఎమ్మెల్యేకు వివరించారు. కళ్యాణదుర్గం పట్టణంలో 30సంవత్సరాలుగా సాధ్యం కాని పనులను ఎమ్మెలల్యే చొరవతో కళ్యాణదుర్గం పట్టణంలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ రూపుదిద్దుకునేందుకు జరుగుతున్న కృషిని పట్టణ ప్రజలు ప్రశంసించారు.

జిల్లా అంతటిని కరువు మండలాలుగా ప్రకటించండి

- దళారుల దందాలను అరికట్టండి - సమావేశానికి హాజరు కాని అధికారులకు మెమో ఇవ్వండి
- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - స్టాండింగ్ కమిటీ సభ్యుల డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ , సమావేశానికి హాజరైన సభ్యులు, అధికారులు

అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి జడ్పి సర్వ సభ్య సమావేశం, స్టాండింగ్ కమిటీ సమావేశాలకు హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చేయాలని జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అద్యక్షతన ప్రణాళిక, ఆర్థిక గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, పనులు స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించారు. అదే విధంగా సాంఘీక సంక్షేమం, వ్యవసాయ, స్త్రీ సంక్షేమం, స్థాయి సంఘ సమావేశాలను ఆయా కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ.. జిల్లా అంతటా కరువు ఉన్న 17 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం సమంజసం కాదన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సభ్యులు డిమాండ్ చేయగా, ఆ మేరకు ప్రభుత్వానికి నివేదించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధికారులకు సూచించారు. అదే విధంగా కక్కలపల్లి టమోటా మండిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కొందరు పన్నులు వసూలు చేస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా డిపిఓ ఇతర శాఖల అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేస్తామని ఇన్‌చార్జ సిఇఓ వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. అదే విధంగా మార్కెటింగ్‌లో దళారులదే రాజ్యం అవుతోందని, దళారులు నిర్ణయించిన మేరకే పంటలు కొనుగోలు చేస్తున్నారని, మార్కెటింగ్ అధికారులు ఏం చేస్తున్నట్లు అని సభ్యులు ప్రశ్నించారు. అయితే సమావేశానికి మార్కెటింగ్ అధికారులు హాజరు కాకపోవడంతో వారికి మెమోలు ఇవ్వాలని జడ్పి చైర్మన్ ఆదేశించారు. అదే విధంగా పంచాయితీ రాజ్ ఉన్నతాధికారులు **మిగతా 3వ పేజీలో**

టూరిజం హబ్‌గా పుట్టపర్తిని తీర్చిదిద్దుతాం -మంత్రి ఎస్.సవిత

బోటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు, బోటులో షికారు చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు

బుక్కపట్నం, నవంబర్ 08, ప్రభాతవార్త

పుట్టపర్తినీ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని బుక్కపట్నం చెరువులో సాయి ఆక్వా బోటింగ్‌ను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. సాయి ఆక్వా బోటింగ్ నిర్వాహకులు పుట్టపర్తి కి చెందిన ఓనర్ జ్యోతి కేశవ ఆధ్వర్యంలో 27 లక్షలుతో 10 ఏళ్ల లీజుకు ప్రభుత్వం నుంచి తీసుకున్నట్లు తెలిపారు. పుట్టపర్తి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు బోటింగ్ విహార యాత్రను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంతంలో బోటింగ్ ఏర్పాటు చేయడం వల్ల దేశ విదేశీ భక్తులతో పాటు స్థానిక ప్రజలకు ఈ పర్యాటక కేంద్రంగా ఉల్లాసాన్ని కలిగించే విధంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో పుట్టపర్తి నియోజకవర్గాన్ని ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమే కాకుండా ఒక ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం మంత్రితోపాటు ఎమ్మెల్యే, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బోటులో కొద్దిసేపు షికారు చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇరిగేషన్ రెవిన్యూ పోలీస్ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి బిజెపి జనసేన కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా పెండిగ్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే రైతులకు మంజూరు చేయాలి

విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

రాయదుర్గం, నవంబర్ 08 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా సంవత్సరాల కొద్ది పెండింగ్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే రైతులకు మంజూరు చేయాలని సిపిఐ తాలుకా కార్యవర్గ సభ్యులు కొట్రేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి ఏతి బాలచంద్రకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కణేకల్లు, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, హిరేహాళ్ మండలాల్లో దాదాపు కొన్ని వందల మంది రైతులు డిడిలు తీసి విద్యుత్‌శాఖకు చెల్లించి సంవత్సరాలు కొద్ది అవుతున్నా ఇప్పటికి రైతులకు సకాలంలో ట్రాన్ఫార్మర్లు అందించడంలో విద్యుత్‌శాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. తాలుకా వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు బోర్లు వేసుకుని డ్రిప్పు పైపులు విత్తనాలు కొనుగోలు చేసి డిపోలు వస్తే సాగు చేయడానికి మొదలు పెడదామని ఉన్నారని, రైతులకు డిపిలు రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పెండిగోన్లఉన్న డిపిలను ప్రతి ఒక్కటి రైతులకు మంజూరు చేసేలా విద్యుత్‌శాఖ అదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సకాలంలో డిపిలు అందజేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపినిస్తామని విద్యుత్‌శాఖ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలుకా అధ్యక్షులు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం తాలుకా అధ్యక్షులు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు, ఏఐవైఎఫ్ తాలుకా అధ్యక్షుడు కుమార్ తేజ, సిపిఐ నాయకులు చౌడప్ప, రైతులు తిప్పేస్వామి, లక్ష్మణ్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

భౌతిక శాస్త్ర విభాగ విద్యార్థులకు ప్రశంసలు

రాయదుర్గం రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న పలువురు వక్తలు

స్థానిక కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యయన విద్యార్థినీ, విద్యార్థులు 30రోజుల పాటు శ్రీరామకృష్ణ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పోషకాలతో కూడిన వివిధ రకాల ఫలాలని అందజేశారు. 30రోజుల పాటు కళాశాలకు చెందిన భౌతిక శాస్త్ర విద్యార్థిని, విద్యార్థులు క్రమం తప్పకఉండా ఆశ్రమాన్ని సందర్శించి వారికి సేవ చేయడం జరిగింది. నెల రోజులపాటు ఈ కార్యక్రమం చేసినందుకు విద్యార్థిని, విద్యార్థులకు రామకృష్ణ వృద్ధాశ్రమం మేనేజర్ జయంతి సురేష్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామ మూర్తి మాట్లాడుతూ మానవ సంబంధాలన్ని అధ్వాన్నంగా తయారవుతున్న ఈ రోజుల్లో మా కళాశాల విద్యార్థినివిద్యార్థులు ఈ విధంగా వృద్ధులకు సేవ చేసి భవిష్యత్తులో తమ తల్లిదండ్రులకు సేవ చేసుకునేందుకు అలవాటుగా దీన్ని స్వీకరిస్తారని భావిస్తున్నానని, ఈ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు వృద్ధాశ్రమం యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జయంతి సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఈ విధమైన సేవా భావం కలిగి ఉండడం ఈ కాలంలో గొప్ప విషయమని వీరిని ప్రశంసా పత్రం ద్వారా అభినందిస్తున్నానని, విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకుల హర్షధ్వానాల మధ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, తెలుగు అధ్యాపకులు లక్ష్మినారాయణ, భౌతిక శాస్త్ర అధ్యాపకులు జిసివై ప్రసాదు, దొడ్డ నాగప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి. కోదండరాములు, డి.నారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీవన శైలిలో మార్పులు...

అసంక్రమిక వ్యాధుల నుండి రక్షణ. మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

రాయదుర్గం, నవంబర్ 08 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్

ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, పక్షవాతము, అసాధారణ కొలెస్ట్రాల్ శాతము వంటి అసంక్రమిత వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని, అధిక నడుము చుట్టు కొలత శరీరంలోని ఆసాధారణ కొవ్వు శాతాన్ని సూచిస్తుందని, నడుము చుట్టు కొలత సరచూసుకోవడం వల్ల పైన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం స్వచ్ఛ రాయదుర్గం, స్వస్థ రాయదుర్గంలో భాగంగా పట్టణంలోని ఓబుళాచారీ రోడ్డులో అసంక్రమిత వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రైడే డ్రైడే పై అవగాహన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటికి అసంక్రమిత వ్యాధులు ఎన్‌సిడి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా వైద్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు సహకరించి అన్ని ఆరోగ్య విషయాలను వారికి తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా క్యాన్సర్ కొరకు ఇంటి దగ్గరే స్క్రీనింగ్ జరిపి అనుమానిత కేసులను అనంతపురంలోని అంకాలజీ డిపార్ట్మెంట్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. క్రమం తప్పని నడక, నూనెల వాడకం తగ్గించుట, ఆకుకూరలు, కూరగాయాలు అధికంగా భుజించుట, శరీర బరువు నియంత్రణలో ఉంచుకొనుట, మానసిక ఒత్తిడిని తగ్గించుకొనుట, ధూమపానం మానివేయుట, మద్యపానము మానివేయుట వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మినరసమ్మ, శాంతకుమారి, హెల్త్ సెక్రటరీలు ఈశ్వరి, మమత, సరోజ, రూప, ఆశా కార్యకర్తలు జ్యోతి, విజయలక్ష్మి, పద్మ, అంజినమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సహాయం అందించండి

రాయదుర్గం రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త:

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి గౌతమ్

మండల పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన విద్యార్థి కావలి గౌతమ్ తీవ్ర ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడని, ఆర్థిక స్తోమత లేక దాతలు సహాయం కోసం తల్లిద్దండ్రులు శైలజ, ప్రభాకర్‌లు ఎదురుచూస్తున్నారు. విద్యార్థి కావలి గౌతమ్ ఊపిరితిత్తుల సమస్యతో తీవ్ర అనారోగ్య కారణంగా సవేరా ఆసుపత్రిలో వేటిలేటర్ పై ఉన్నాడని, రెండు రోజులకే రూ.1.30లక్షలు ఖర్చు అయిందని తల్లితండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఎలాగైనా కొడుకును బ్రతికించుకోవాలని ఆ విద్యార్థి తల్లిదండ్రులు సహాయం కోసం అర్థిస్తున్నారు. మానవత్వంతో ఎవరైనా సహాయం చేసే ప్రతి ఒక్కరూపాయి విద్యార్థి ప్రాణాలను రక్షిస్తుందన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని, తోచిన సహాయంచేసి ఆవిద్యార్థి ప్రాణాలుకాపాడుకోవడానికి సహాయం అందించాలని తల్లిదండ్రులు కోరారు. ఎవరైనా సహాయం అందించాలను కుంటే బాధితుడు గౌతమ్ మామ కె. ఉలిరాజు సెల్ నెంబర్ 9652757649కానీ, అకౌంట్ నెంబర్ 20255222560 ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0000960కు పంపాలని ఆ విద్యార్థి తల్లిదండ్రులు అర్థిస్తున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

కంబదూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

కంబదూరు పోలీస్‌స్టేషన్‌ను, పరిసరాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ జగదీష్

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి పోలీస్‌స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నమోదైన కేసుల వివరాలు, పట్టుబడ్డ వాహనాల గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రలపై దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. కంబదూరుకు కర్ణాటక బార్డర్ సమీపంలో ఉండడంతో అక్రమ రవాణాతోపాటు నేరాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది కొరతకు సంబంధించి విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే నూతన ఎస్సైను నియమిస్తామని తెలియజేశారు. ఎస్పీ వెంట రూరల్ సిఐ నీలకంఠేశ్వర, శెట్టూరు ఎస్సై రాంభూపాల్, స్థానిక ఏఎస్ఐ ఓబుళపతి, హెడ్ కానిస్టేబుల్ జాఫర్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

చెలిమెపల్లి గ్రామంలో 104 వైద్య సేవలు

బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త

యంఎల్‌హెచ్‌పి ఆధ్వర్యంలో 104 వైద్య సేవలు

మండల పరిధిలోని చెలిమీపల్లి గ్రామంలో 104 వైద్య సేవలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగులకు వైద్యసేవలు అందించి వారికి మాత్రలు, మందులు పంపిణీ చేయడం జరిగింది. నిబంధనలు ప్రకారం వైద్యులు పర్యవేక్షణలోఓ చికిత్స నిర్వహజంచాలి కానీ గ్రామంలో ఉన్న యంఎల్‌హెచ్‌పి, ఏయన్‌యంల ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం ఏమిటని రోగులు మాట్లాడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లా పరిసత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రసంగించిన జడ్పిటిసి ప్రభావతమ్మ

బ్రహ్మసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త

సమావేంలో ప్రసంగిస్తున్న జడ్పిటిసి ప్రభావతమ్మ

అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయపు భవనంలో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతమ్మ బ్రహ్మసముద్రం మండల సమస్యలు తీర్చాలని ప్రసంగించారు. ఇందులో భాగంగా బైరవాణి తిప్ప ప్రాజెక్టు సంవృద్ధిగా నీరు వచ్చిందున కుడి కాలువకు నీరు వదలుతుండడంతో రైతులకు ఆర్‌బికె కేంద్రాల ద్వారా వేరువనగ విత్తనాలు, ఎరువులను పంపిణీ చేయాలని ఆదేవిధంగా బ్రహ్మసముద్రం, కసూ్తర్బా పాఠశాలలకు ప్రహారీ గోడ ఎత్తులేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రహారీగోడ ఎత్తును పెంచాలని, అదే విధంగా పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించడానికి ఉపాధ్యాయులు లేరని అదే విధంగా పలు అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో ఉపాధ్యాయులు కొరతతో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారని తక్షణం ఉపాధ్యాయులను నియమించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని జడ్పి టిసి ప్రభావతమ్మ సభాముఖంగా తెలియజేశారు.

మృతి చెందిన ఉపాధ్యాయుడికి పాడే మోసిన ఎంఈఓ

శెట్టూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

పాడె మోస్తున్న ఎంఈఓ

మండలంలోని ములకలేడుకు చెందిన ఉపాధ్యాయుడు నరసింహులు (38) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ ఉపాధ్యాయుల బృందంతో కలిసి ములకలేడు గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయుడు పాడే మోసి అంత్యక్రియలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రాయుడు, ఉపాధ్యాయులు రాజన్న, తిప్పేస్వామి, చిరంజీవి, వెంకటేష్, మహేష్, మారుతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిడ్నీ ఇన్స్‌పెకక్షన్ బాధితుడికి ఆర్థిక సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్

శెట్టూరు, నవంబర్ 8 ప్రభాతవార్త



సాయం అందజేస్తున్న దృశ్యం

కిడ్నీ ఇన్స్‌పెక్షన్ బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ బద్దేనాయక్ ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో భాగంగాకుందుర్పి మండలం జంబుల గుంపల గ్రామానికి చెందిన దుర్గన్న (42) కిడ్నీ ఇన్స్‌పెక్షన్‌తో బాధపడుతుండగా విషయం తెలుసుకుని మాకొడికి పాఠశాలలో విరామ సమయం లో దుర్గన్న సోదరుడు చౌడప్ప కు రూ.15000 నగదును అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న మా సోదరుడు దుర్గన్నను ఆదుకున్నందుకు చౌడప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకొడికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు ఉమాపతి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

లేపాక్షి, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని అన్ని పంచాయతీల్లో ఈ నెల 9,10,,23,24 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నాలుగు రోజుల పాటు ఎన్నికల ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల వ్యాప్తంగా 40 పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఒలు, ఏఇఆర్ఒల పర్యవేక్షణలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా ఓటర్ నమోదుకు ఫారం-6, మృతి చెందిన వారి ఓటరు తొలగించుటకు ఫారం-7, ఇప్పటికే ఓటర్ జాబితాలో నమోదు చేసిన సవరణ కోసం లేదా నియోజకవర్గం పరిధిలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి ఓటరు మార్పు కోసం ఫారం-8ను పూర్తి చేసి అందచేయాలని తహశీల్దార్ తెలిపారు.

అయ్యప్పస్వామి విగ్రహాల ఊరేగింపు

హిందూపురం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

స్వామివారి విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో శ్రీఅయ్యప్పస్వామి ఆలయ పునర్నిర్మాణం జరిగిన క్రమంలో ఈ నెల 14న శ్రీఅయ్యప్పస్వామి మూలవిరాట్ నూతన పంచలోహ విగ్రహం ప్రతిష్ఠాపన సందర్భంగా శుక్రవారం ముద్దిరెడ్డిపల్లి వీధుల్లో స్వామివారి విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డిసి ఆంజనేయులు, పల్లా లక్ష్మీకుమార్, వంజునాథ్, చంద్రమోహన్, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

35వవార్డులో టిడిపి సభ్యత్వ నమోదు

హిందూపురం టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 35వవార్డు ముద్దిరెడ్డిపల్లిలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పల్లా కుమార్, మారుతి, వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి పిహెచ్‌సిలో గర్భవతులకు వైద్యపరీక్షలు

- అన్నదానం చేసిన లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి, నవంబర్ 8 ప్రభాతవార్త

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్‌లు గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లీ బిడ్డ క్షేమంగా వుండాలంటే డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. అనంతరం లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్ మిత్రబృందం గర్భవతులు, బాలితలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

23న సాగునీటి సంఘాల ఎన్నికలు

లేపాక్షి, నవంబర్ 8 ప్రభాతవార్త

ఈ నెల 23న సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. మండలంలోని చోళసముద్రం, కల్లూరు. మానేపల్లి, సిరివరం, విభూతిపల్లి, మైదుగోళం, ఓబులాపురం, తిమ్మగానపల్లి, కంచిసముద్రం, పెద్దచెరువు, చిన్నచెరువు, లేపాక్షి పెద్దచెరువు, లేపాక్షి చిన్నచెరువు, కొండూరు. పులమతి గ్రామాల చెరువులకు సంబంధించి ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఇందుకు సంబంధించి ఆయా సాగునీటి సంఘాలకు ఆయకట్టు రైతులు ముసాయిదా జాబితాను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రచురణ కోసం సిద్ధం చేయడం జరిగిందన్నారు. సంబంధిత ఆయకట్టు రైతులు సదరు ముసాయిదా జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు, సవరణలు వుంటే ఈ నెల 12వతేదీలోపు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి లేదా తహశీల్దార్ కార్యాలయంలో తెలియచేయాలని తహశీల్దార్ కోరారు.

ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండానే అంగన్వాడీ ఉద్యోగం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త:

నియామక పత్రాలు అందుకున్న నూతనంగా ఎంపికైన అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు.

నియోజకవర్గం వ్యాప్తంగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఎంపికైన నూతన అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రాలను వారు అందజేశారు. ఎంపికైన ఉద్యోగస్థులు మాట్లాడుతూ ఎలాంటి డబ్బు తీసుకోకుండా ఉద్యోగ అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్‌ల ద్వారా పిల్లలకు, గర్భిణీలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కోసమే గ్రామసభలు - ఆర్డీవో సువర్ణ

పిజిఆర్ఎస్‌పై గ్రామ సభలు నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 08, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలలో ప్రధానంగా రెవిన్యూలోని భూ సమస్యలు మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలోని లోచర్ల గ్రామ సచివాలయ సమీపంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ముఖ్యంగా భూ సమస్యల పైన 6 వినతలు, పంచాయతీ రాజ్ లో పెన్షన్ కొరకు ఒక వినతి, హౌసింగ్ పై మూడు వినతులు రావడం జరిగిందని మండల తాసిల్దార్ నీలకంఠారెడ్డి తెలిపారు. వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలను రెవిన్యూ ఉన్నతాధికారుల సమక్షంలోనే అక్కడికక్కడే పరిష్కరించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్ బాబు, వీఆర్వో చెన్నయ్య, మాజీ సర్పంచ్ కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు దూరంగా ఉండండి.

- కలిసి మెలిసి ప్రశాంతంగా జీవించండి

- కళ్యాణదుర్గం మండలంలోని గోళ్ల గ్రామ ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

సమస్యలకు దూరంగా ఉండాలని, కలిసి మెలిసి ప్రశాంతంగా జీవించాలని గోళ్ల గ్రామ ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గోళ్ల గ్రామంలో పర్యటించి గ్రామంలో పీర్ల చావిడి వద్ద గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు గొడవల జోలికి వెళ్లకుండా ఉండేలా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలుంటే పోలీసుల దఖుష్టికి తీసుకోసేనత చట్ట పరిధిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, ఎటువంటి

సమావేశానికి హాజరైన ప్రజలు

గొడవలు చేసుకోవద్దని సూచించారు. కక్షలు, కార్పణ్యాలు వద్దని, గ్రామాభివృద్ధి, పిల్లల భవిష్యత్తు ముఖ్యమన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని, బయటికెళ్లేటప్పుడు సెల్‌ఫోన్‌ను మరువకుండా ఎలాగైతే తీసికెళ్తామో అదే విధంగా హెల్మెంట్ తీసుకెళ్లాలని తెలిపారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులు, కోడి పందేలకు దూరంగా ఉండాలని, వీటి వల్ల జీవితాలు నాశనం కావడంతో పాటు కేసుల్లో ఇరుక్కుపోయి భవిష్యత్తును అంధాకారం చేసుకుంటారని హితబోద చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటిపి ఫ్రాడ్స్, లోన్‌యాప్‌లు, ఉద్యోగాల పేరున మోసాలు, ఆన్లైన్‌లో అరెస్టు చేస్తామని నకిలీల బెదిరింపులు, ఇలా చాలా సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే గంజాయిను సమిష్టిగా పారద్రోలని, ముఖ్యంగా యువత మేల్కొని గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ మహిళా పోలీసులతో సమావేశమై గ్రామాల్లోని మహిళల సమస్యలపై సమీక్షించారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా కృషి చేయాలని, పోలీసులకు సహరిస్తూ ఎప్పటికప్పుడు తాజా పరిస్థితులను తెలియజేయాలన్నారు. ఏవైనా ఘటనలు తలెత్తితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, చట్టపరమైన చర్యలఉ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు కళ్యాణదుర్గం రూరల్ యుపిఎస్ సిఐ వంశీకృష్ణ, రూరల్ సీఐ నీలకంఠేశ్వర్, ఎస్సై రాంభూపాల్ మరియు టిడిపి మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం. ఎంపిడిఓ

డి.హీరేహాళ్, నవంబర్ 08 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ దాస్‌నాయక్

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా మానవుల జీవనసరిలో మార్పులు అవసరమని అన్ని రంగాలందు అభివృద్ధి చెందేందుకు విద్య ఎంతో అవసరమని ఎంపిడిఓ దాస్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గవిసిద్దేశ్వర మండల సమైక్య ఆధ్వర్యంలో వయోజన విద్యారిసోర్స్ పర్సన్ పరమేశ్వరప్ప ఆధ్వర్యంలో విద్యా ప్రాధాన్యతపై వెలుగు ఏపిఎం జయచంద్ర నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆయన మహిళ అసైక్య సభ్యులకు పలు విషయాలను వివరిస్తూ మహిళా సమైక్య సభ

ఈ నెల 11వతేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 8 ప్రభాతవార్త

ఈ నెల 11వతేదీలోపు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల వెరిఫికేషన్ ప్రక్రియపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఒ, ఆర్డీఒలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూముల దృవీకరణకు సంబంధించి జిల్లాలో ఎక్కువగా పెండింగ్ వున్న కంబదూరు. కుందుర్పి మండలాల్లో ఈ నెల 11వతేదీలోపు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కంబదూరు. కుందుర్పి మండలాలను కళ్యాణదుర్గం ఆర్డీఒ ప్రత్యేక దృష్టితో తనిఖీ చేసి అవగాహన కల్పించి వేగవంతంగా పెండింగ్ వున్న భూముల దృవీకరణను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ వున్న మండలాల్లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ నెల 11వతేదీలోపు పెండింగ్ వున్న మండలాల నుండి నివేదిక అందించేలా చూడాలని డిఆర్ ఓను ఆదేశించారు. ఇందులో ఏవైనా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సందేహాలు వుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

వయోజన విద్య ఎంతో ప్రయోజన విద్య - మండల విద్యాశాఖ అధికారి కృష్ణ నాయక్

గాండ్లపెంట, నవంబర్ 8 ప్రభాతవార్త

వయోజన విద్య ఎంతో ప్రయోజన విద్య అని మండల విద్యాధికారి కృష్ణ నాయక్ తెలిపారు. గాండ్ల పెంట మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రంపై వయోజన విద్యాశాఖ నిర్వహజించిన మండల స్థాయి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఎంపిడిఓ పాల్గొని మాట్లాడుతూ.. వయోజనుల విద్యపై ఆసక్తికర విషయాలు చెప్పారు. విద్య జీవి తాంతం ప్రయోజనకరమే అని ఆయన తెలిపారు. అలాగే వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు మాట్లాడుతూ..

ఈ కార్యక్రమం ప్రత్యేకంగా తక్కువ మహిళా అక్షరాస్యత కలిగిన మండలాలలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిఆర్‌డిఎ సహాయ ప్రాజెక్టు అధికారి సూర్య నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పిన ఈ గురుతర బాధ్యత సమర్థ వంతంగా నిర్వహిస్తామని చెప్పారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పద్మావతి కార్యక్రమం అమలు, వయోజన విద్యా కేంద్రాలు అంగన్‌వాడీ కేంద్రాలలో నడిపేందుకు మా సహకారం ఉంటుందని తెలిపారు.

ఉల్లాస్ సమాజంలో అందరికీ జీవితకాల అభ్యసన, అవగాహన :

ఉల్లాస్ కార్యక్రమం లబ్దిదారు లు 15 సంవత్సరాలు పైడిన, 50 సంవతసఱాలు వరకు ఉన్న నిరక్షరాస్యులైన స్వయం సహా యక సంఘాల సభ్యులు, ప్రభు త్వ పాఠశాలలో పని చేస్తున్న వంట మనుషులు, ఆయాలు, హెల్పర్లు, నైట్ వాచ్ మెన్, అం గన్‌వాడీ డీలర్లు, గ్రామ పంచా యితీ

మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి కృష్ణ నాయక్

పారిశుద్ధ్య కార్మికు లను అక్షరాస్యులుగా తీర్చి దిద్దుట. ఉల్లాస్ లక్ష్యం : అక్షరా స్యతా కార్యక్రమంలో నిరక్షరాస్యులుగా నమోదు క ఆబడిన లబ్దిదారులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యలపై అవగాహనను అభ్యాసన వాచకాల ద్వారా బోధనతోపాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యతలపై వీడియోలు ద్వారా అవగాహన కల్పిస్తూ మహిళల్లో సాధజకారత సాధజంచుట అభ్యసనా కేంద్రాలు గ్రామాలలో గల అంగన్‌వాడీ కేంద్రం లేదా కమ్యునిటీ హాల్‌లలో ప్రతి రోజు సాయంత్రం 2 గంటలపాటు సిసిలు గుర్తించిన, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్స్ ద్వారా నిరక్షరాస్యులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ంపిడిఓ, ఎంఈఓ, ఎపిఎం సూర్యనారాయణ, సిసిలు షాకీర్, నిర్మలమ్మ, రఘునాథరెడ్డి, జానకీ విఓఎలు పాల్గొన్నారు.

ఆరునెలలు గడవకనే ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం - సిపియం నాయకులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 8, ప్రభాతవార్త : ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హమీ ఇచ్చిన కూటమి నాయకులు ఆరునెలలు గడవకనే భారీగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు కరెంట్ షాక్‌లు ఇస్తున్నా రని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ఇఎస్ వెంకటేష్, బడా సుబ్బిరెడ్డి, లక్ష్మీనారాయణ విమరి ్శంచారు. శుక్రవారం మహ్మదాబాద్ క్రాస్‌లో సిపియం మండల వాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూటమి నాయకులు ఎన్నికల వాగ్దానానికి విరుద్ధంగా విద్యుత్ చార్జీలను 44 శాతం పెంచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో బిజేపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, దేశప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్న బిజేపి మతోన్మాద శక్తులను ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ బ్యాంకు సిఫారస్సులకు అనుగుణంగా విద్యుత్ ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అధిక ధరలకు ప్రైవేటు విద్యుత్ కంపెనీల నుండి కొన్న విద్యుత్‌కు గాను సర్ధుబాటు ఛార్జీల పేరుతో 2024 నవం బర్ నుండి 2026 జనవరి వర కూ యూనిట్ రూ0.83 పైస లు చొప్పున 15 నెలలు పా టు వినియోగదారులు అదనంగా చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరిం చుకో వాలన్నారు. లేక పోతే ఉద్యమా ల్ని ఉధృతం చేస్తామని ప్రభు

జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

త్వాన్ని హెచ్చరించారు. ఇదే సందర్భంలో సిపిఎం మండల కార్యదర్శిగా కుళ్లాయప్పను ఎక్రగీవంగా ఎంపిక చేశారు. ఈ సమావేశంలో నాయకులు వి వి రమణ, మండల కార్యదర్శి కుళ్లాయప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యులకు ఉల్లాస్ కార్యక్రమం ఎంతో ఉపయోగం

మాట్లాడుతున్న వయోజన విద్య సూపర్‌వైజర్ సుధాకర్

నంబులపూలకుంట, నవం బర్ 8 ప్రభాతవార్త

ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం నిరలక్షరాస్యులకు వరం లాంటిదని వయోజన విద్య సూపర్‌వైజర్ సుధా కర్ యాదవ్ తెలిపారు. ఎంపి డిఓ ఆఫీస్‌లో వయోజన విద్య సూపర్ఎ జర్ సుధాకర్ అధ్యక్షతన వయోపజన విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఉల్లాస్ ప్రాథమిక అక్షరాస్యత అంటే చదవడం రాయడం గణిత ప్రక్రియలు నెరవేర్చటమే కాకుండా మారుతున్న సమాజానికి అవసంమైన ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత లీగల్ అక్షరాస్యత వీడియో పాటలు నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ద్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరాస్యులైన సభ్యులకు మాత్రమే ఉద్దేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటనారాయణ మండల విద్యాధికారి గోపాల్‌నాయక్, సిడిపిఓ నరసమ్మ, మౌలాబి, సూపర్‌వైజర్, క్లస్టర్ కోఆర్డినేటర్ వివోఏలు వాలెంటరీ టీచర్లు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

అమడగూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఎస్ఐ వెంకటనారాయణ శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసుకానిస్టేబుల్ సుధాకర, విజయ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

తలుపుల, నవంబర్ 08,ప్రభాతవార్తః

మండలకేంద్రంలోని ఎగువపేట సమీపంలోని ఏటి గంగమ్మ గుడి పోయే దారిలో బ్రిడ్జి దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం .మధ్యాహ్న సమయంలో గొర్ల కాపరులు గొర్లు మేపుతుండగా అక్కడ ఈగలు ముసురు తుండడంతో గర్తించిన కాపరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం చేరవేయగా హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వ్యక్తి మృతదేహాన్ని బయటికి తీసి పరిశీలించి క్లూస్ టీమ్,డాగ్ స్క్వాడ్ రప్పించారు.మృతుని ముఖం పూర్తిగా ఛిధ్రం కావడంతో ఎవరైంది తెలియరాలేదు.మృతుని చేతి మీద తెలుగులో ఆంజి అని ఇంగ్లీష్‌లో ఉమ అని పచ్చ ఉన్నది.ఈ విషయం తెలుసుకున్న కదిరి సి,ఐ డి,యస్,పి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.తలుపుల పోలీస్‌స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

జిల్లా అంతటిని కరువు మండలాలుగా ప్రకటించండి

(మొదటి పేజీ తరువాయి) కూడా సమావేశానికి రాకపోవడంపై జడ్పి చైర్మన్ తీవ్రంగా స్పందించారు. అధికారులు సమావేశాలకు రాకుంటే, సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. అదే విధంగా జిల్లాలో కందిపంట ఆశా జనకంగా ఉందని పంట దిగుబడి పెరిగితే ధరలు తగ్గే అవకాశం ఉన్నందున ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించారు. జిల్లాలోని రైతాంగాన్ని పరిహారం రాలేదని బీమా అయినా అందించాలని సభ్యులు కోరారు.

సిద్దరాంపురం ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజనం సరిగా లేక విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్స్ తెచ్చుకుంటున్నారని సభ దృష్టికి జడ్పిటిసిలు తీసుకొచ్చారు. ఫీజు రీయెంబర్స్‌మెంట్ అందించాలని, పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని పలువురు సభ్యులు సూచించారు. రానున్న జడ్పి సర్వసభ్య సమావేశానికి సత్యసాయి జిల్లా నుంచి కలెక్టర్‌తోపాటు అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యేలా చూడాలని సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జడ్పి చైర్మన్ ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మతోపాటు పలువురు జడ్పిటిసిలు పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

పుట్లూరు మండల చెరువులకు నీరు నింపాలని ఎమ్మెల్యేకు వినతి

పుట్లూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని సుబ్బరాయసాగర్‌తో పాటు పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు నీరు నింపి ప్రజలకు తాగు, సాగునీటి కష్టాలు రాకుండా చూడాలన్నారు. బుక్కరాయసముద్రం మండలం జంతలూరు గ్రామంలో గత ప్రభుత్వం మార్కెట్‌యార్డుకు 10 ఎకరాలు కేటాయించిందని, దాన్ని ఇంత వరకు అమల్లోకి తీసుకరాలేదన్నారు. ప్రస్తుతం జంతలూరు గ్రామ పరిధిలో ఔటర్ రింగ్‌రోడ్డు కూడా వుందని కావునా కూటమి ప్రభుత్వం 25 ఎకరాలు కేటాయించి మార్కెట్‌యార్డు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివశంకర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుంచెరపు గంగాధర్, మాజీ మండ లాధ్యక్షులు శ్రీనివాసులు, పుట్లూరు మండల ఉపాధ్యక్షులు రామిెండ్డి, నరసింహారెడ్డి, ప్రధాన కా ర్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, మదిరేపల్లి నరేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసిన రాయల్ మురళీ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాయల్ మురళీ

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో రాయల్ మురళీ

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్‌శాఖ మంత్రులు కొణిదెల పవన్ కళ్యాణ్‌ని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మదకశిర శాసనసభ్యులు తిరుమల తిరుపతి బోర్డు సభ్యులు ఎంఎస్.రాజుతో కలిసి మర్యాద పూర్వకంగా రాయల్ మురళీమోహన్ కలిశారు.

నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే

బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, డిఎం మైనుద్దీన్

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక ఆర్టిసి బస్టాండ్‌లో కదిరి నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు నూతన బస్సు సర్వీసులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. స్థానిక ఆర్టిసి డిపోలో సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టిసి డిపో మేనేజర్‌తో అన్నారు. అనంతరం నూతన బస్సు సర్వీసును రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించిన తర్వాత ఎమ్మెల్యే కొంత దూరం వరకు బస్సును నడిపారు. కార్యక్రమంలో స్థానిక ఆర్టిసి సిబ్బంది, ఎమ్మెల్యే నాయకులు పాల్గొన్నారు.

రేపు జరిగే వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

కదిరి, నవంబర్ 8 ప్రభాతవార్త

ఈ నెల 10న ఆదివారం కదిరిపట్టణంలో జరిగే స్వాతంత్రయ్య సమరయోధులు వడ్డేఓబన్న విగ్రహ్యావిష్కరణ మహోత్సవాన్ని జయప్రదం చేయానలి శ్రీఖాద్రి వడ్డెర సంఘం అధ్యక్షులు డాబా గంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. విగ్రహ్యావిష్కరణ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వడ్డెర నాయకులు, డివిజన్‌పరిధిలోని వడ్డెర ప్రజా నీకం ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు రమణ, నరసింహులు, గోవర్ధన్, చంద్రశేఖర్, గంగాధర్, ఖద్దర్ రమణ ఉత్తప్ప, పాలచంద్ర, పార్థసారధి, గంగరాజు, గణేష్‌లు పాల్గొన్నారు.

శింగనమల ఎఈఓగా విశ్వేశ్వరి

శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త

పదోన్నతిలో భాగంగా పుట్లూరు మండలం బాలాపురం సచివాలయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వేశ్వరి పదోన్నతిలో భాగంగా శింగనమల ఏఈఓగా నియమించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు.

ఏఈఓ విశ్వేశ్వరి

డ్రైడే ఫ్రైడేపై అవగాహన

తాడిపత్రిటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

పట్టణంలోని సంజీవనగర్ 3వ రోడ్డులోని 24వ సచివాలయం పరిధిలో డ్రైడే ఫ్రైడేపై శుక్రవారం కౌన్సిలర్ కోటా సుశీలమ్మ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్ర ంగా వుంచుకోవాల న్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం దోమలపై దండ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ కోట లక్ష్మిెండ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి - రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని రూరల్ సిఐ శివగం గాధర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని ఐటిఐ కళాశాలలో శుక్రవారం మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. వాటిని వాడడం వల్ల శారీరకంగా మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకా కుండా మాదకద్రవ్యాల మత్తులో అనేక నేరాలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం వుందని ఆయన హెచ్చరించారు. చెడు వ్యసనాలకు దూరంగా వుంటూ తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

తాడిపత్రి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచుదామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టణలోని చిరువ్యాపారులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన పరిశుభ్రతపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత విషయంలో రాజీపడమని ఎవరైనా ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చెత్త సేకరణ విషయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చిరువ్యాపారులతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

వివాహాలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్, సత్యసాయి ఫంక్షన్‌హాల్, బొజ్జయ్య ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుక లకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వధూవరులతో రమేష్‌రెడ్డి

5 మంది జూదరులు అరెస్ట్ - రూ.15,740 స్వాధీనం

తాడిపత్రిరూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త

వండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని విల్లాస్‌వద్ద పేకాట ఆడుతున్న వారిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 15,740 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

జూదరులను అరెస్ట్ చేసిన దృశ్యం

డ్రిప్‌పైపులకు నిప్పు - రూ.70 వేలు నష్టం

పుట్లూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని మడ్డిపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అనే రైతు అరటి తోటలోని డ్రిప్‌పైపులకు గురువారం రాత్రి గుర్తుతెలి యని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో డ్రిప్‌పైపులు కాలిపోగా దాదాపు 70 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

డ్రిప్పుపైపులు కాలిపోయిన దృశ్యం

విఎఎకు పదోన్నతి

విఎఎను సన్మానిస్తున్న దృశ్యం

పుట్లూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామ వ్యవసాయ సహాయకు రాలు(విఎఎ)గా విధులు నిర్వ హిస్తున్న విశ్వేశ్వరికి పదోన్న తి లభించింది. ఆమె ఎఇఒ గా శింగనమల మండలానికి వెళుతున్న సందర్భంగా శుక్రవారం స్థానిక కార్యాలయ ంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కాత్యాయిని, సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం ఏఒ మాట్లాడుతూ విశ్వేశ్వరి అంకితభావంతో విధులు నిర్వహిస్తుండేదని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ హరి, విఎఎ బార్గవి, విహెచ్ఎ ఆదినారాయణ, ప్రవీణ్, రామలక్ష్మి, మనోరమ, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAMEER (Old Name) S/O YAKOOB SAB, Residency. D.No: 26-4-3403, MELAPURAM, HINDUPUR, Sri Sathya Sai District, A.P,. Changing MY NAME From SHAMEER (old name) To **K Y SHAMEER AHMED** (New Name) Hence forth I am being called as **K Y SHAMEER AHMED** (NEW NAME) FOR ALL PURPOSES

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR :: ANANTHAPURAMU-515002 (A.P.)INDIA

Tender Notice

NIT No. 01/JNTUA Wall Calendars, Desktop Planners and Telephone Directory for the year 2025, Date: 07-11-2024

Tenders are invited from reputed firms for the Designing, Printing & Supply of JNTUA Wall Calendars, Desktop Planners and Telephone Directory for the year 2025. For details visit the AP e-procurement portal https://tender.apeprocurement.gov.in with Tender ID: 764074.

Sd/- **REGISTRAR**

04ATP08_04ATP08.qxd 08-11-2024 PM 10:42 Page 1

సమస్యలపై సిపిఎం ప్రజాపోరు

ప్రజాపోరుతో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 14వ తేది వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజీవ్ కాలనీ పంచాయితీలోని పలు కాలనీలలో ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చి ఇప్పుడు హామీ లను అమలు చేయడంలో జాప్యంగా చేస్తున్నదని విమర్శించారు. ప్రజలపైన విపరీతమైన భారాలు మోపుతూ నిత్యవసర సరుకుల ధరలను అరికట్టడంలో విఫలమైనారని విమర్శించారు. ఏ నిత్యవసర సరుకు ధరలు చూసినా గతం కంటే విపరీతంగా ధలు పెరిగాయని తెలిపారు. మహిళలు, దళితులు బాలికలపై నిత్యం అత్యాచారాలు, హత్యలు దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని అధికారంలో ఉన్న మంత్రులు తప్పించుకోవడం కోసం మంత్రులే ఒకరిమీద మరొకరు విమర్శలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ విధంగా చేసుకుంటే సమస్యలను ప్రజలను పక్కదారి పట్టించిన వారు అవుతారని తెలిపారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరా రు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలందరికీ ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు కొందరికి మాత్రమే ఇస్తామని చెప్పడం ప్రజలను మోసగించిన వారు అవుతారని తెలిపారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని, నాణ్యమైన కరెంటు ఇస్తామని చెప్పి, రైతులకు క రెంటు మీటర్లు పెట్టమని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఏ విధానాన్ని అమలు చేసినవో ఈ ప్రభుత్వం కూడా అ విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదిన ఆర్డిఓ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ప్రజలను కూడా గట్టి ధర్నా చేస్తున్నామని ఈ ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి, రాజీవ్ కాలనీ ఉపసర్పంచు మసూద్, సిపిఎం పార్టీ నగర నాయకులు ప్రకాష్, వలీ, నూరుల్లా, డేవిడ్ మహాదేవ్ నగర్ శాఖ కార్యదర్శి వెంకట శ్రీనివాసులు, గణేష్‌నాయక్ కాలనీ శాఖ కార్యదర ఇశ రాము, లాలు, ఆది, రాజగోపాల్, మంజు, శంషాద్, పీర, షెక్షావలి, రియాజ్, నరసిం హులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌పాలనలోనే పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం

- కేంద్రం నిధులలో మీ గొప్పతనం ఏంటి - పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించిన వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త

.రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే గ్రామాల్లో పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతం అయిందని వైఎస్ఆర్‌సిపి పంచా యితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేక్ల సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపా పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి 10 మంది సిబ్బందిని అందులో నియమించి గడపగడపకు సంక్షేమ పథకాలను ప్రభుత్వ సేవలను అందించింది వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. సీఎంఎఫ్ఎస్‌ని 2017లో పంచాయితీ రాజ్ వ్యవస్థకు అనుసంధానం చేసి పంచాయితీ రాజ్‌నిధులలో దారి మళ్లించింది చంద్రబాబు నాయుడు కాదా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ఐదు నెలల పాలనలో పంచాయితీలకు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదలచేయ లేదని ఇది పంచాయితీ వ్యవస్థ పట్ల మీకున్నచిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం 15 ఫైనాన్స్ క మిషన్ కింద రాష్ట్రానికి రూ.988.77 కోట్లను విడుదల చేస్తే.. ఇందులో మీ గొప్పతనం ఏంముందో చరెప్పగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌కు స్థానిక సంస్థల మీద,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధు లకు ప్రోటోకాల్ పాటించాలని బహిరంగంగా అధికారులకు చెప్పగల ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం నుంచి రాజ్యాంగ బద్ధంగా విడు దల చేసిన ఎన్ఆర్‌జిఎస్ నిధులలో గ్రామ సర్పంచు, పాలక వర్గాన్ని కాదని థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పచ్చ మూక లకు పనులు కట్టబెట్టి నిధుల దుర్వినియోగం చేస్తున్నది వాస్తవం కాదా అన్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా మాటల్లో కాకుండా చేతల్లో స్థానిక సం స్థల ప్రజా ప్రతినిధుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు.

మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

విజయవంతంగా కొనసాగుతున్న జీ తె లుగు సింగింగ్ షో సరిగమప సీజన్-16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచి తెలుగు ప్రేక్షకులకు ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్‌కి సంగీత దిగ్గజాలు కోటి ఎస్పీ శైలజా, కాసర్ల శ్యామ్‌తోఓ ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్‌గా మారుతున్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ స్పెషల్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్‌ను మరింత స్పెషల్ చేస్తోంది. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచింది. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు తప్పక చూడండి. సంగీత ప్రియులకు జీ తెఎలుగు కానుక, సరిగమప సీజన్-16 ఈ ఆదివారం నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు మిస్ కాకండి

పప్పూరు రామాచార్యులు 128వ జయంతి

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

స్వతంత్ర్య సమరయోధులు శ్రీబాబు వడంబడికలో రాయలసీమకు ప్రాతినిధ్యం వహించిన ప్రముఖులలో ఒకరు ప్రముఖ పత్రిక సంపాదకులు, కీ.శే .పప్పూరు రామాచార్యుల 128వ జయంతిని అనంతపురం సాహిత్య మిత్ర బృందం ఆధ్వర్యంలో స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్‌లో పుష్ప రామాచార్యుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి మాట్లాడుతూ.. పప్పూరు రామాచార్యులు రాయలసీమ ఉద్దండులలో ఒకరు. ఆయన రచనలు, సంపాదకీయాలు రాయలసీమ వెనుకబాటుతనానికి అద్దం పడుతూ యువతలో చైతన్యం నింపడానికి 15 రోజులకు ఒకమారు వ్యాసాలు ప్రచురించేవారు, అంతేకాకుండా ఆయన అనంతపురానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. జిల్లా జాషువా పీఠం ప్రదాన కార్యదర్శి హెచ్.నాగలింగయ్య, అనంత సాహితీ ప్రస్తానం వ్యవస్థాపకులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి, విశాలాంధ్ర బుక్‌హౌస్ నిర్వహకులు చెట్ల ప్రవీణ్ మాట్లాడుతూ.. 1926 సాధన పత్రిక స్థాపించి ప్రచురించారు. ఆయన సమకాలిన సమాజ పరిస్థితులు సాంఘీక దురాచారాలపై జాతీయ ఉద్యమం మొదలైన అంశాలపై హాస్య వ్యంగాత్మక ధోరణిలో 50పైగా వ్యాసాలు వెలువరించారు. అనంతపురంలో గ్రంథాలు, గ్రంథాలయం స్థాపనకు ఎనలేని కృషి చేసినటు వంటి త్యాగశీలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్ష ణ ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కె.సుబ్బరాయుడు, విజయభాస్కర్‌రెడ్డి, విశాలాంధ్ర నిర్వహకులు శ్రీనివాసులు, హరీస్, తిమ్మప్ప, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కీ.శే.పప్పూరు రామాచార్యుల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సాహిత్య మిత్ర బృందం సభ్యులు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

మధుసూదన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన గుంతకల్లు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి

కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం నుంచి వై.తిమ్మారెడ్డి, జి.మల్లికార్జునల ఆధ్వర్యంలో సుమారు 30 మంది జిల్లా అధ్యక్షుల సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనంతపురం జిల్లాలోని సమ స్యలపై పోరాటంచ చేస్తామని అన్నారు. ముఖ్యంగా పార్టీలో చేరిన వారు తమ నియోజకవర్గ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాటాలు చేయాలన్నారు. విద్యుత్‌ఛార్జిల పెంపుదలను నిరసిస్తూ నేడు జరగనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీలాన్, కుళ్లాయప్ప, రామిరెడ్డి, చంద్ర, సోని యా శీన, ప్రసాద్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఓబులేసు, యూత్ కాంగ్రెస్ నాయకులు మూర్తి, మైనార్టీ నాయకులు షఫీ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీలు ఆంధ్ర జట్టుకు ఇద్దరు ఎంపిక

Emp. ID. 1005320

షేక్ దాదాపీర్ షేక్ బాషా

Emp. ID. 1072697

సాయి తరుణ్ కుమార్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

వచ్చే ఏడాది జనవరిలో ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ బాస్కెట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున అనంతపురం జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక య్యారు. ఇందులో అనంత పురం జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో టైపిస్ట్‌గా పని చేస్తున్న షేఖ్ దాదాపీర్ షేకీర్ బాషా పామిడి మ ండలం రామరాజు పల్లి సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సాయి తరుణ్ కుమార్‌రెడ్డి ఎంపికయ్యారు.

.రేపు జరగాల్సిన ఉచిత డిఎస్సీ శిక్షణ పరీక్ష వాయిదా

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజనాది సదుపాయాలతో డిఎస్సీ శిక్షణను పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేట్ శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా శిక్షణ ఇప్పించుటకు నిర్ణయిం తీసుకుంటూ ఈ నెల జరగాల్సిన స్క్రీనింగ్ టెస్ట్ వాయిదా వేసినట్లు డిడి కుష్బూ కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ నాయకులకు ఏపీజీఈఏతో ఎలాంటి సంబంధం లేదు

సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష, కార్యదర్శులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్; 8 నగరంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం నాయకుల సమావేశం నిర్వహి ంచారు. సందర్భంగా అనంతపు రం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు , జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.... ఈనెల తొమ్మిదవ తేదీ నగరం లోని ఉపాధ్యాయ భవనం లో జూపల్లి రమణ కుమార్ మరియు పాటిల్ విజయ భాస్కర్ రెడ్డి కన్వీనర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వసభ్య సమావేశానికి ఎటువంటి అధికారిక లేదని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమునకు ఎటువంటి సంబంధం లేదని, రాష్ట్రం లోని 26 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సూర్యనారాయణ నాయకత్వమే ప్రభుత్వం చే గుర్తించబడిన ఏకైక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి నిజమైన సంఘము అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బ్యానర్ పైన శనివారం ఏర్పాటు కాబోతున్న సమావేశ నికి ఎటువంటి గుర్తింపు లేదని తెలియజేస్తున్నాము. అంతేకాకుండా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆస్కార్ రావును, శ్రీకాంత్ రాజు లను26 జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కలసి సంఘం నుంచి బహిష్కరించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సూర్యనారాయణ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి ఎటువంటి సంబంధం లేదని, ఉమ్మడి జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులు గమనించాలని కోరారు.

యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో సిల్వర్ జూబ్లీ సందర్భంగా క్రీడా, ఎత్నిక్‌డే సంబరాలు

సంబరాలు చేసుకుంటున్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ, పీజీ కళాశాల ఇరవై ఐదవ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర్‌రెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ సందర్భంగా క్రీడా, ఎత్నిక్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు క్రీడా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కే యూనివర్సిటీ క్రీడా విభాగం ఆచార్యులు జెస్సీ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ఎవి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాసులు, ఏఓ శ్రీనాథ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా న్యాయ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశా లలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ జడ్జి జి.శివ ప్రసాద్, న్యాయవాది జి.పద్మజా, డా.బిఎన్ శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ బాబా ఫకృద్దీన్, రామకృష్ణ, ఎన్సిసి ఆఫీసర్స్ జైను బేగం, మురళీ పాలొగ్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు విద్యార్థులకు డ్రగ్స్ వాడడం వల్ల దుష్ప్రభావాలు మందు తాగడం వల్ల కలిగే చెడు ప్రయోజ నాలు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ మొదలగు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.

శింగనమలలో టిడిపి సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపినేతలు

.శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని యా దవ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు లీలావతి ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.ఎరిస్వామి, యాదవ్, జల్లి బాలరాజు, తిప్పయ్య, ఆంజినేయులు, కాయల రాజశేఖర్ యాదవ్,మహేష్‌యాదవ్, భరత్ యాదవ్, శివయాదవ్, అఖిల్ యాదవ్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు..ఎంపీడిఓ

మాట్లడుతున్న ఎంపీడిఓ సాల్మన్

బుక్కరాయసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త

చదువుతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఎంపిడిఓ సల్మాన్ అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యలయంలో వయోజన విద్య శాఖ ద్వారా జరిగే నిరంతరం విద్యా కార్యక్రమం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ,సల్మాన్. ఎంఇఒ నాయక్,వెలుగు ఎపిఎం నారాయణస్వామి, ముఖ్య అథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ చదువుతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైయిన గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల సభ్యలు సచివాలయం ఉద్యోగులు,వెలుగు యానిమేటర్లు నిత్యం గ్రామీణ ప్రాంతా ప్రజలకు వివరించి ప్రతి ఒక్కరు చదువుకొని అక్షర జ్ఞానం కలిగే విధంగా చూడాలన్నారు. ఎపిఎం నారాయణస్వామి మాట్లడుతూ ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని ప్రతి మహిళా చదువు ఇంటికి వెలుగు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో గ్రామీణ ప్రాంత ప్రజలకు అక్షర జ్ఞానం కల్పించాలన్నారు. సీడిపీఓ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరంతర విద్యా కార్యక్రమాన్ని ప్రారంబిందని గ్రామీణ ప్రాంత ప్రజలకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెలుగు యానిమేటర్లు సచివాలయం ఉద్యోగుల ద్వారా బోదన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా సూపరవైజరు ఉషారాణి, వెలుగు ఎపియం నారాయణస్వామి,సీసీలు ఈశ్వ రయ్య, ఇందిరమ్మ ,లక్ష్మినారా యణ,ఐసిడిఎస్ సూపరువైజ రు నాగమణి,మహిళా యానిమేటర్లు తదితిరులు పాల్గొన్నారు.

.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితమే

- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తిక్‌రెడ్డి

ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తిక్‌రెడ

పామిడి, నవంబర్ 8 ప్రభాతవార్త

.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితమే అని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి పేర్కొన్నారు. జనన ఇతరాత్ర ధృవీకరణ పత్రాల కోసం మా ఆసుపత్రి వక్తుల పేరు చెప్పి కొందరు గుర్తుత ఎలియని (బయటి వ్యక్తులు) వ్యక్తులు మొత్తాన్ని సేకరిస్తున్నారని ~~మా దృష్టికి వచ్చిందని అం~~దు వల్ల ఎవరికి ఎటువంటి మొత్తాన్ని ఇవ్వ వద్దని దళారులను నమ్మి మోసపో వద్దని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి ప్రభాతవార్త ద్వారా తెలియజే శారు. వైద్య సేవలను అందించడం, జనన ఇతరాత్ర ధృవీకరణ పత్రాలను జారీ చేయడం అన్ని ఉచితం అన్నారు. ఆసుపత్రిలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ఎవరైనా డబ్బుని డిమా ండ్ చేస్తే నేరుగా వచ్చి మాకు (వైద్యాధికారికి) ఫిర్యాదు చేయాలని సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తికరెడ్డి వెల్లడించారు.

వైకాపా సోషల్ మీడియా పై కక్ష సాదింపు

మాట్లాడుతున్న ఎస్‌సి సెల్ కన్వీనర్

బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త

వైకాపా సోషల్ మీడియా పై కూటమి ప్రభుత్వం కక్షసాదింపు చర్యలు చేపడుతుందని వైకాపా బుక్కరాయసముద్రం మండల ఎస్సీ సెల్ కన్వీన్వనర్ వరికూటి కాటమయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లడుతూ శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండలంలో వైకాపా జడ్పిటీసి నీలం భాస్కర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సాకే లక్ష్మినారాయణ, చేనేత మండల అధ్యక్షులు భాస్కర్ పై కక్షసాదింపుతో కూటమి ప్రభుత్వం నోటీసులు ఇచ్చి సోషల్ మీడియా స్వేచ్ఛని గొంతు నొక్కడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం,కూటమి ప్రభుత్వనికి నూకలు చెల్లాయని మరొసారి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు భూకబ్జాలు,ఇసుక దోపిడి, లిక్కర్, ఎస్సీ,ఎస్టీ భూములు దౌర్జన్యంగ లాక్కోవడం,ఆడవారి పై అత్యాచారాలు చేస్తుంటే వాటిని కూటమి ప్రభుత్వం వెనుకేసుకొస్తాందన్నారు. కక్షసాదింపుతోనే కేసులకు పెట్టుతు న్నారు. ఇలాంటి కేసులకు వైకాపా బెదరదన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకుడు బాబాఫకృద్దీన్

బుక్కరాయసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని జనవై తన్య నగర్,హెచ్ఎల్‌సి కెనాల్ దగ్గర పైప్ లైన్ రోడ్డు శివార ప్రాంతం వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని శింగనమల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు శ్రావ ణీశ్రీకి జిల్లా టిడిపి నాయకులు బాబాఫకృద్దీన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ ఆయన ఎమ్మెల్యేతో మాట్లడుతూ విద్యుత్ దీపాలు లేక రాత్రి సమయం లో చీకటిమయంగా ఉందన్నారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఉంది, దానితోపాటు కొత్తగా ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారు. రాత్రి సమయంలో వృద్దులు పిల్లలు తిరగడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. కెనాల్‌లో నీళ్ళు ఉన్నందున విషపురుగులు, పాములు తిరుగుతున్నాయి, వాటినుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్6/22 లోకేషన్ దగ్గర విద్యుత్ సరఫరా చేసే లైన్ లేకపోవడంతో విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు,అదనంగా 4విదు త్ స్తంబాలు ఏర్పాటుచేసి విద్యుత్ సౌఖ్యర్యం కల్పించాని ఎమ్మెల్యేని కోరారు. ఈ సంద ర్భంగ బండారు శ్రావణీశ్రీ స్పందిస్తూ సంబందిత విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్‌కి వినతి పత్రాన్ని పంపించి త్వొరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు..ఎంపీడిఓ,ఎపిఎం

బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త

చదువుతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రద్యేకమైయిన గుర్తింపు వస్తుందని ఎంపీడిఓ సల్మాన్,వెలుగు ఎపిఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యాల యంలో వయోజన విద్యా శాఖ ద్వారా జరిగే నిరంతరం విద్యా కార్యక్రమం ఉల్లాస్ శిక్షణకార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడిఓ

యువత మేలుకో ఓటరు నమోదు చేసుకో

- 18 ఏళ్లు నిండిన యువతి యువకులు అర్హులు

- తహశ